# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356

సోమవారం 29-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 117 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083


'హెచ్1-బీ' వీసాలపై

## మోసపోవద్దు




### అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు

వీసా దరఖాస్తుదారులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవుతుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది.

తైవాన్‌కు ఆయుధాలు

## అమ్మొద్దు



- అమ్మితే మూల్యం చెల్లించుకుంటారు
- అమెరికాకు చైనా హెచ్చరిక
- ఇప్పటికే ఆయుధాల సరఫరాలో సహకరించిన 20 అమెరికా కంపెనీలపై ఆంక్షలు

## ఉప ఎన్నిక వస్తే మళ్లీ విజయమే: *దానం నాగేందర్*



రాజీనామా అంశం, ఉపఎన్నికల్లో పోటీ చేయడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో ఆయన సమావేశమై మాట్లాడారు. రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు ధైర్యం ఉందని.. అది కార్యకర్తల ద్వారా వచ్చిందని చెప్పారు. కార్యకర్తల అండతోనే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినట్లు చెప్పారు. ఉపఎన్నిక వస్తే మళ్లీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. సీఎం పదవికి గౌరవం ఇవ్వడం మరిచింది బీఆర్ఎస్ నేతలే అని విమర్శించారు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో అగౌరవంగా మాట్లాడింది ఆ పార్టీ వాళ్లేనని మండిపడ్డారు. విమర్శలు చేస్తే.. ప్రతివిమర్శలూ ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో దిగ్విజయ్

# ప్రకంపనలు

- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై దిగ్విజయ్ ప్రశంసలు
- మరో తలనొప్పిగా మారిన డిగ్గుభాయ్ వ్యవహారం
- మొన్నటివరకు కేంద్రం, మోడీపై ప్రశంసలు కురిపిస్తూ వచ్చిన శశిథరూర్



కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ దిగ్విజయ్ సింగ్ చేసిన సోషల్ మీడియా పోస్ట్ హస్తం పార్టీకి కొత్త తలనొప్పి తెచ్చి పెట్టింది. ప్రధాని నరేంద్ర మోడీ పాత ఫొటోను షేర్ చేస్తూ, బీజేపీ, ఆరెస్సెస్ సంస్థాగత బలాన్ని ఆయన ప్రశంసించడం రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరుగుతున్న సమయంలోనే దిగ్విజయ్ సింగ్ ఈ పోస్ట్ చేయడం మరింత ప్రాధాన్యతను సంతరించుకొన్నది. కాంగ్రెస్ సీనియర్ నేత అయిన దిగ్విజయ్ సింగ్ 1990ల నాటి ఓ అరుదైన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అందులో బీజేపీ దిగ్గజం ఎల్కే అద్వాణి కుర్చీలో కూర్చొని ఉండగా, ఆయన పాదాల చెంతలో నేలపై ఒక సామాన్య కార్యకర్తలా (నేటి ప్రధాని) నరేంద్ర మోడీ కూర్చొన్నారు. ఆ చిత్రం కింద దిగ్విజయ్ సింగ్ ఓ ఆసక్తికరమైన విషయం చెప్పారు.

రాబోయే రోజుల్లో ప్రజల అవసరాలు

# పెద్ద ఎత్తున తీరుస్తాం



2 లో

- వారం వారం ఇందిరమ్మ ఇల్లుల బిల్లులు చెల్లిస్తున్నాం
- గత పాలకులు అందరినీ తాకట్టు పెట్టి 8.50 లక్షల కోట్ల అప్పు తెచ్చి సంక్షేమ పథకాలు చేపట్టలేదు
- ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ అల్లకల్లోలం చేసింది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

రాబోయే రోజుల్లో ప్రజల అవసరాలు పెద్ద ఎత్తున తీరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లోని అనంతనగర్‌లో 33/ 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించి మరో సబ్ స్టేషన్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ ప్రభుత్వం మన అందరిదీ వనరులు, సంపద పోగు చేసి ప్రతి పైసా ప్రజలందరికీ పంచుతాం తప్ప దోపిడీదారులు, పాలకుల కోసం కాదు అని అదే మా ముందున్న లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

నాడు రాజకీయ తరగతులు

# నేడు విద్యా బుద్ధులు

- గండిపేట గుర్తులు... అలనాటి స్మృతులు
- విలువలతో కూడిన విద్యను అభ్యసించండి
- కార్యకర్తల పిల్లలకు చదవు చెప్పేందుకు విద్యా సంస్థలు స్థాపించాం
- దేశం మెచ్చే విద్యా సంస్థగా ఎన్టీఆర్ విద్యా సంస్థలు వెలుగొందాలి
- ఎన్టీఆర్ పట్టుదలే నారా భువనేశ్వరికి వచ్చింది
- ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు



గండిపేట ప్రాంగణానికి రాగానే పాత స్మృతులు... అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ లోని గండిపేటలో శనివారం ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కాలినడకన తిరుగుతూ ఎన్టీఆర్ స్కూల్ ప్రాంగణాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ సంస్థకు చెందిన విద్యార్థులు గాడ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు.

2027 నాటికి 40 శాతానికి

## బంగ్లాదేశ్ ముస్లింలు



- అసోం సీఎం హిమంత వ్యాఖ్యలు
- అసోంలో సగటున 4శాతం పెరుగుతున్న బంగ్లా ముస్లింలు
- ఇది అసోం అస్థిత్వానికి ముప్పుగా పరిణమిస్తోంది
- ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ వెల్లడి హెచ్చరిక

అసోం జనాభాలో వేగంగా మార్పులు జరుగు తున్నాయని ఆ రాష్ట్ర సీఎం హిమంత బిస్వ శర్మ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా నిష్పత్తిపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

పర్యాటక మంత్రి జూపల్లి

# వినూత్న ఆలోచన

- ఆదివాసీ గూడెం నుంచి మహానగరం వైపు.. ఆదివాసీలకు హైదరాబాద్ విజ్ఞాన యాత్ర!
- అక్కడి చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ఆకాశహర్మ్యాలు, నగర జీవన విధానాన్ని చూపిస్తాం
- ఆదివాసీ గూడేల్లో పక్కా ఇళ్ల నుంచి పలక, బలపం దాకా..అన్ని సౌకర్యాలు సమకూరుస్తాం
- కుమ్మరికుంట ఆదివాసీలతో మంత్రి జూపల్లి ముచ్చట!
- సాంస్కృతిక మార్పిడి ద్వారా గిరిజన గూడెల వికాసం



2 లో

దివాసీలను ఆధునిక ప్రపంచంతో మమేకం చేసేందుకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ప్రకృతి ఒడిలో ఉన్న మినీ కాశ్మీర్ గా పిలిచే ఉమ్మడి ఆదిలాబాద్ ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులు వస్తుంటారు. కానీ, ఇక్కడే పుట్టి పెరిగిన అడవి బిడ్డలకు ఆధునిక ప్రపంచం ఎలా ఉంటుందో తెలియకపోవడం నన్ను కలచివేసింది. అందుకే, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు వద్ద గల కుమ్మరికుంట గూడెం ఆదివాసీలను ప్రత్యేక బస్సుల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తీసుకువెళ్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

ఎంజీనరేగా రద్దుకు దేశవ్యాప్తంగా

# ఉద్యమం

- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం నిర్ణయం
- ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేయడానికి పక్కా ప్రణాళిక
- ఉద్దేశపూర్వకంగానే ఎస్ఐఆర్‌ను తీసుకొచ్చారన్న ఖర్గే



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీనరేగా) రద్దుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం అవసరమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అనేది తీవ్రమైన సమస్య అని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ను ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేయడానికి పక్కా ప్రణాళికతో తీసుకొచ్చిన కుట్రగా అభివర్ణించారు.

దేవాలయాల అభివృద్ధికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- అయ్యప్ప స్వాములతో కలిసి 'పేటతుళ్లి' ఆడిన మంత్రి పొన్నం
- కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధుల మంజూరు
- శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్




2 లో

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సిద్దేశ్వర గుట్టపై వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శుక్రవారం జరిగిన ఈ వేడుకకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా మండల పూజ ప్రముఖ వేద పండితులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

హిందువులు

# ఏకమవ్వండి



- బంగ్లాలో పరిస్థితిపై బీజేపీ ఆందోళన
- బంగాల్లో కాగడాల ర్యాలీ

బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై, ముఖ్యంగా హిందువులపై జరుగుతున్న దాడులు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. ఈ ఘటనలకు నిరసనగా బీజేపీ శ్రేణులు బంగాల్లోని సిలిగురిలో కాగడాల ర్యాలీ నిర్వహించాయి.

# అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**మేకర్తి దినపత్రిక .డిసెంబర్.28 సిద్దిపేట జిల్లా అక్బర్పేట .భూంపల్లి మండలం .బస.బాలకిషన్ ప్రతినిది**



దేశ స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చరిత్ర మర్చిపోలేనిది.దేశంలోని పేదల కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంస్కరణలు చేపట్టింది.గ్రామపంచాయతీయులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రోజ్ గార్ నిధులు, 13 వ మరియు 14వ ఫైనాన్స్ ద్వారా నిధులు ఇచ్చింది.ఈ విషయం ఎంపీ రఘునందన్ రావు గారికి తెలవకపోవడం దారుణం.దుబ్బాక నియోజకవర్గంకు ఎంపీగా రఘునంద రావు గారు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేసిన.దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్.అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్,జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య రాజకీయాలకు పునాది వేసిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీని 1885 డిసెంబర్ 28న ముంబైలో స్థాపించిన అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ గారు. దీనికి మొదటి అధ్యక్షుడుగా వోమేశ్ చంద్ర బెనర్జీ వ్యవహరించడం జరిగింది తెలిపారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో 1885-1947 కాలంలో భారత స్వాతంత్ర్య పోరాటానికి కాంగ్రెస్ పార్టీ వెన్నెముకగా నిలిచి ప్రధాన నాయకులు మహాత్మా గాంధీ గారి అహింస,సత్యాగ్రహం సిద్ధాంతంతో పాటు, జవహర్‌లాల్ నెహ్రూ,సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ మరి ఎందరో మహా నాయకుల సారథ్యంలో 1947 ఆగస్టు 15న భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. స్వాతంత్ర అనంతరం పాలన (1947-1964)భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో రాజ్యాంగ అమలు, ప్రజాస్వామ్య బలోపేతం, భారీ నీటి పారుదల ప్రాజెక్టులు కృషి చేశారని తెలిపారు.ఇందిరా గాంధీ1966-1984హయాంలో బ్యాంకుల జాతీయాకరణ, గరీబీ హటావో నినాదం,1971 యుద్ధ విజయం సాధించడం జరిగిందని తెలిపారు.రాజీవ్ గాంధీ 1984-1989 హయాంలో ఐటీ, టెలికాం విప్లవానికి నాంది,యువ నాయకత్వానికి ప్రోత్సాహం ఇవ్వడం జరిగిందని తెలిపారు. తర్వాత ఏర్పడిన యుపిఎ ప్రభుత్వాలు 2004-2014 మన్‌మోహన్ సింగ్ ప్రధాని హయాంలో ఆర్థిక వృద్ధి, చట్టం, ఆహార భద్రత చట్టం తీసుకువచ్చి దేశ ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని ఈ సందర్భంగా తెలియజేసిన పాతూరి వెంకటస్వామి గౌడ్, కమలాకర్. 2014 నుండి ఏర్పడిన బిజెపి ప్రభుత్వం పైన ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం,రాజ్యాంగ రక్షణ, ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి పైన నిరంతరం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారు గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిదిలిస్తుందని అది ఈ రోజే జరుగుతున్న ప్రక్రియ అని చెప్పడం దారుణమని తెలిపారు. గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు రోజ్ గార్ నిధులని, 13వ మరియు 14 ఫైనాన్స్ నిధులు కూడా నేరుగా గ్రామ పంచాయతీలకు ఇచ్చిందని ఈ విషయం రఘునందన్ రావు గారికి తెలవకపోవడం దాన్ని కొత్తగా సర్పంచ్లకు చెప్పడం రఘునందన్ రావు గారు చతురత అనుకుంటున్నారని కానీ దీని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. ముందుగా రఘునందన్ రావు గారు మెదక్ ఎంపీగా దుబ్బాక నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, మండల ప్రధాన కార్యదర్శులు కోనపురం బాల్ యాదవ్, సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, ఉప సర్పంచ్ జీడిపల్లి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కడవెరుగు రమేష్, చాట్లపల్లి బాలా గౌడ్, మల్లక్ మల్లేశం, మండల నరసింహులు, రేకులకుంట మల్లన్న డైరెక్టర్ షేర్వాపురం బాలరాజ్, కూడ వెల్లి డైరెక్టర్ కడవెరుగు నాగరాజు, ఏనగంటి చంద్రం, మాజీ సర్పంచు పెరిక మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరంధ రవీందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి, బండారి ఆశ గౌడ్, పాతూరి ప్రదీప్ రెడ్డి, పల్లె సుధాకర్ (లెజెండ్), రెడ్డి బాల్ నర్సు, జంగి బిక్షపతి, బి ఎల్లం, తిప్పనబోయిన స్వామి, మమ్మద్ సాజిద్, నిఖిల్, చౌదర్పల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పట్టణంలో గాలిపటాల దుకాణాల్లో పోలీసుల తనిఖీలు

**– నిషేధిత 'చైనా మాంజా' విక్రయిస్తే కఠిన చర్యలు**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల**




**అన్నమ్మ.**

సిద్ధిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు పట్టణంలోని వివిధ గాలిపటాలు మరియు మాంజా విక్రయ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణదారులు ఎవరూ కూడా నిషేధిత చైనా మాంజాను విక్రయించకూడదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి విక్రయాలు జరిపితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, షాపుల లైసెన్సులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. పశువులు , పక్షులకు తీవ్ర నష్టం కలిగిస్తాయని, అలాగే వాహనదారులు ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని, ఇలాంటి సంఘటనలు జరగకుండా పట్టణంలో వ్యాపారులు మాంజా ధారాలను విక్రయించరాదని సూచించారు. ఈ దారం విద్యుత్ తీగలకు తగిలితే షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. చైనా మాంజా వాడకం మరియు విక్రయం చట్టరీత్యా నేరం. దీనివల్ల జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ప్రజల భద్రతకు అనుకూలమైన సాధారణ పత్తి దారాన్ని మాత్రమే ఉపయోగించాలని కోరడమైనది. ప్రజలందరూ పోలీసులకు సహకరించి సురక్షితంగా పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశాడమైనది.

# 141 ఏళ్ల కాంగ్రెస్ సేవ, త్యాగం, ప్రజాస్వామ్యానికి అంకితం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

దేశ స్వాతంత్ర్య సమరానికి ఊపిరి పోసి,రాజ్యాంగ విలువలకు కంచుకోటగా నిలిచిన ప్రజల పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని జనగామ నియోజకవర్గ ఇంచార్జి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి పార్టీ జెండాను ఆవిష్కరించిన జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 141 ఏళ్ల కాంగ్రెస్ చరిత్ర అనేది కేవలం గతం కాదు అది మన అందరి బాధ్యత. పార్టీ అంటే పదవులు కాదు ప్రజల పక్షాన నిలబడే సంకల్పం. కాంగ్రెస్ అంటే నిన్న, నేడు, రేపు ప్రజాపాలనకే అంకితమైన ప్రయాణం. దేశానికి స్వాతంత్ర్యం మాత్రమే కాదు, ప్రజలకు హక్కులు కల్పించింది కాంగ్రెస్ పార్టీ. రాజ్యాంగానికి ప్రాణం పోసింది కాంగ్రెస్ పార్టీ." అని స్పష్టం చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకొని, సమానత్వం న్యాయం అభివృద్ధి అనే మూడు స్తంభాలపై రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమురవెల్లి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహరెడ్డి,జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా,జనగామ, తరిగొప్పుల, నర్మెట్ట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, వగాలబోయిన యాదగిరి, రాజబోయిన లక్ష్మీనారాయణ, సర్పంచ్ లు చిర్ర సత్యనారాయణరెడ్డి, కర్రె పర్ష రాములు,కార్ల సరిత, అర్జుల మధుసూదన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బానోతు బన్సి నాయక్, బోట్ల నర్సింగరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు మెడ శ్రీనివాస్,బక్క శ్రీనివాస్, అలేటి సిద్దిరాములు, సాదం మధుసూదన్, మహేందర్, తుపాకుల రాములు,సిద్ధులు, బిక్షపతి, చిన్న, నరేందర్, ప్రవీణ్,రఘు గౌడ్,రాజు,వివిధ మండలాల నాయకులు, వివిధ గ్రామాల,వార్డుల అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచుల ఆధ్వర్యంలో సర్పంచుల ఫోరం అధ్యక్షున్ని ఎన్నుకోవాలి.

**చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



. బచ్చన్నపేట మండలంలోని సర్పంచులు లేకుండా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని ఎన్నుకోవడం పూర్తిగా హాస్యాస్పదమని అని అన్నారు. మండల సర్పంచుల ఆధ్వర్యంలోనే సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని ఎన్నుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల ఫోరం అనేది గ్రామ పాలనకు కీలకమైన వేదిక అని, అలాంటి ఫోరం ఎన్నికల్లో మండల సర్పంచులను పక్కన పెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. సర్పంచుల సమిష్టి అభిప్రాయాలు, సూచనలు లేకుండా ఫోరం అధ్యక్షుడిని ఎంపిక చేయడం వల్ల గ్రామాల సమస్యలు, అభివృద్ధి అవసరాలు సరైన రీతిలో ప్రతిబింబించవని పేర్కొన్నారు.మండల స్థాయిలో గ్రామాల మధ్య సమన్వయం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల సమర్థ వినియోగం కోసం సర్పంచుల ఫోరం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అందువల్ల మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొనే విధంగా సమావేశం నిర్వహించి, ప్రజాస్వామ్య పద్ధతిలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని ఎన్నుకోవాలని ఆయన సూచించారు.భవిష్యత్తులో ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా సంబంధిత అధికారులు, నాయకులు జాగ్రత్త వహించాలని, సర్పంచులభవిష్యత్తులో ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా సంబంధిత అధికారులు, నాయకులు జాగ్రత్త వహించాలని, సర్పంచుల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న కోరారు.

# ప్రజల దాహార్తిని తీర్చడమే పాలకవర్గం ఏకైక లక్ష్యం

**– ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి**

**– బాల వికాస వాటర్ ప్లాంట్ పునప్రారంభం**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

ప్రజల దాహార్తిని తీర్చడమే ఏకైక లక్ష్యంగా పాలకవర్గం ముందుకు సాగుతుందని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి అన్నారు. గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్ చెడిపోయి నెలలు తరబడి నుండి తాగునీటి సమస్యతో ప్రజలు



ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సర్పంచ్, పాలకవర్గం సూచనతో 2వ వార్డు సభ్యురాలు అందె లక్ష్మి ముందుకొచ్చి యుద్ధ ప్రాతిపదికన నూతన యంత్రాలు, పరికరాలు తెప్పించి బాగు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చారు. గ్రామస్తుల తాగునీటి సమస్యను తీర్చడం కోసం ప్రత్యేక చొరవ తీసుకొని వాటర్ ప్లాంట్ ను బాగు చేయించిన వార్డు సభ్యురాలు లక్ష్మిని స్థానిక సర్పంచ్ పాలకవర్గం, గ్రామస్తులు అభినందించారు. తొలి అభివృద్ధి పని త్రాగునీరు అందించడంతో ప్రారంభమై గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా ప్రతి వార్డు సభ్యులు ఒక్కొక్క అభివృద్ధి పని చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కడారి పల్లవి-భాస్కర్, అందె లక్ష్మి, సూర అనిత, మంతపురి భాగ్య, ఎండి. హైమద్, జూపల్లి కార్తీక్ రెడ్డి, తాటికొండ శేఖర్, స్వర్గం రాజేష్,భూమని భాస్కర్, గ్రామ పెద్దలు కరెడ్ల మాధవ రెడ్డి, వెలుగల రఘువీర్, అందె నాని బాబు, అందె అశోక్, బోయిని రాజు,పల్లె కనకయ్య, స్వర్గం ఉపేందర్, శనిగరం రమేష్, తాటికొండ బాలచారి, తరికంటి కొమురయ్య,పందిళ్ళ యాదగిరి,సూర సంపత్, కడారి మల్లయ్య, పాల రాజయ్య, ఉడుత బాలరాజు, ఘనపురం వెంకటేష్, కోయినేని శ్రీనివాస్, ఎండి. అక్బర్,కోయినేని క్రాంతి, బోయిని మల్లేశం, కొత్త రాజయ్య, అమరగొండ రామచంద్రం, మండేపల్లి సారయ్య, అమరగొండ మల్లేష్, తోకల రాజు, యాసరేని మల్లేశం, పొడాల శివకృష్ణ, పోలోజు మహేందర్, మహిళా సంఘం సీఏ లు కూస కరుణాకర్, ఆకుల సూర్యకళ, ఉల్లెంగల కవిత, బంధరకంటి తేజ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ మత్తులో డ్రైవింగ్ చేస్తే జైలే దారి

**– హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరిక**




**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 28 ప్రతినిధి**

నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని, కానీ ఆ ఆనందం ఇతరుల ప్రాణాలకు ప్రమాదంగా మారకూడదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.ఆర్. సజ్జనార్ ప్రజలకు కఠిన హెచ్చరిక జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎలాంటి సానుభూతి చూపకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రతి సంవత్సరం న్యూ ఇయర్ వేడుకల సమయంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈసారి ముందస్తుగా చర్యలు చేపడుతున్నట్లు పోలీస్ శాఖ తెలిపింది. "సెలబ్రేషన్ కుటుంబంతో, సురక్షితంగా జరుపుకోవాలి. మత్తులో వాహనం నడిపితే నేరమే, శిక్ష తప్పదు" అని కమిషనర్ సజ్జనార్ అన్నారు.న్యూ ఇయర్ రాత్రి నుంచి జనవరి 1 వరకు నగరవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపడతామని పోలీసులు వెల్లడించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే తక్షణమే అరెస్టు చేసి, కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు. అలాగే నగరంలోని పబ్‌లు, బార్లు, హోటళ్లకు సమయ పరిమితులు విధిస్తూ, రాత్రి 1 గంటలోపే మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రధాన కూడళ్లలో అదనపు పోలీసు బందోబస్తు

# గంభీరావుపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుల బరిలో మద్దుల రాజిరెడ్డి ...

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28 గంభీరావుపేట మండల రిపోర్టర్**

నాగంపేట సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి మండల సర్పంచ్ పోరం అధ్యక్షులుగా ఉండాలని పలువురు సర్పంచులు 'రాజిరెడ్డిని కోరడం జరిగింది రాజిరెడ్డి మాట్లాడుతూ నేను మండలంలో ఉన్న సర్పంచ్ అందరికీ న్యాయం చేస్తానని నన్ను ఏకగ్రీవంగా మీరందరూ ఎన్నుకోవాలని ఎంపీ బండి సంజయ్ ఆధ్వర్యంలో మండలంకు నిధులు తేవడానికి ముందు ఉంటానని అన్నారు ఎంపీ బండి సంజయ్ కుమార్ రాజిరెడ్డికి ప్రత్యేకంగా నిధులు ఇవ్వడానికి ముందున్నారని ఎంపీ నిధుల నుండి ప్రతి గ్రామ పంచాయతీకి 10 లక్షలు ఇప్పియ్యడానికి నేను చొరవ చూపుతానని రాజిరెడ్డి మాట్లాడారుఈ కార్యక్రమంలో ముస్తఫా నగర్ సర్పంచ్ బండ సుకన్య దేవయ్య పొన్నాల సర్పంచ్ పొన్నాల మహేష్ మరియు ఇతర గ్రామ సర్పంచులు పాల్గొన్నారు



## కొమురవెల్లిలో ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆదేశానుసారం కొమురవెల్లి మండల కేంద్రంలో కొమురవెల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, మండల వైస్ ప్రెసిడెంట్ లింగంపల్లి శ్రీనివాస్, కార్యదర్శులు సార్ల లింగం, స్వాములపల్లి రమేష్, శెట్టిపల్లి విజేందర్ , కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుపుల రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎరుపుల కృష్ణ, అయినాపూర్ ఉప సర్పంచ్ మల్లం శీను, రసులాబాద్ గ్రామ అధ్యక్షులు జనగాం శ్రీకాంత్, చెరుకు రమణారెడ్డి, ముత్యం అంజయ్య, ముత్యం నర్సింలు, పుట్ట కనకరాజు, కంకణాల దుర్గయ్య, మల్లం శేఖర్, కోల్ బాయ్ కనకయ్య, గీస లింగం, రామ్ సాగర్ రాములు, లింగంపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెరుగు శ్రీనివాస్ మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం అనే విలువలతో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు.ప్రజల హక్కులు, సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని, అదే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

## టాటా రతన్ టాటా జన్మదిన శుభాకాంక్షలు

మేకార్తి దినపత్రిక,



భారతీయుడు గర్వించదగ్గ ఏకైక సంస్థ .గుండు సూది నుంచి , విమాన విడిభాగాల వరకు తయారుచేసే ఏకైక సంస్థ .పకృతికి విరుద్ధమైన , పొగాకు మద్యం తయారుచెయ్యని ఏకైక సంస్థ .ఎన్ని అవరోధాలు ఎదురైనా , తనకున్న ఆర్థిక మేధోసంపత్తితో భారతదేశానికి సేవలందిస్తున్న ఏకైక సంస్థ . తన వ్యాపారాభివృద్ధిలో 75 శాతం , ప్రజాసేవకే అంకితమైన ఏకైక సంస్థ ఇలాంటి సంస్థను నెలకొల్పిన రతన్ టాటాకి ప్రణామాలు

## జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం.

- లారీ.. కారు డీ..
- బార్య భర్తల మృతి..
- కూతురు పరిస్థితి విషమం



మేకార్తి దినపత్రిక, నిజాంబాద్ రిపోర్టర్ జంగాల గంగాధర్ ప్రతినిధి
నిజామాబాద్ జగిత్యాల జాతీయ రహదారి పై శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది ఈ ఘటనలో నిజామాబాద్ జిల్లా. ఆర్మూర్ మండలం మంథని గ్రామానికి చెందిన కోటగిరి మోహన్ లావణ్య దంపతులు మృతిచెందగా వారి కూతురు కీర్తన పరిస్థితి విషమించడంతో ఆర్మూర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో జర్నలిస్టు చేకూర్తి నవీన్ కు ఘన సన్మానం

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29,సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ జర్నలిస్ట్ చేకూర్తి నవీన్ వారీ సేవలను గుర్తించి సాయి రూప ట్రస్ట్ వారు వారి ఆఫీసులో శాలువాతో సన్మానించడం జరిగింది అనంతరం వారికి సాయిబాబా ఫోటో ఫ్రేమ్ ను అందించారు ఈ సందర్భంగా సాయి రూప ట్రస్ట్ వారు సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అటువంటి జర్నలిస్టులను గౌరవించడం మన బాధ్యత అని ఈ సందర్భంగా సాయి రూప ట్రస్ట్ వారు తెలియజేశారు



# దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29,సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బోయినపల్లి మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని అది ఈ దేశ స్వాతంత్ర్య కాంక్షకు పుట్టిన ఒక గొప్ప ఉద్యమమని కొనియాడారు. 1885లో స్థాపించబడిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ దేశ సమగ్రత, లౌకికవాదం మరియు ప్రజాస్వామ్య విలువల కోసం అలుపెరగని పోరాటం చేస్తోందని వివరించారు.బ్రిటిష్ పాలన నుండి దేశానికి విముక్తి ప్రసాదించడమే కాకుండా స్వతంత్ర భారత నిర్మాణంలో నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు ప్రతి ఒక్కరూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. ముఖ్యంగా గాంధీ-నెహ్రూ కుటుంబం ఈ దేశం కోసం చేసిన త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక భారతానికి పునాదులు వేస్తే, ఇందిరా గాంధీ గరీబీ హటావో నినాదంతో పేదరికంపై ఉక్కుపాదం మోపారని, దేశ సమగ్రత కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించారని గుర్తుచేశారు. ఆధునిక భారత నిర్మాతగా రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన టెలికాం విప్లవం, కంప్యూటర్ విజ్ఞానం వల్లే నేడు భారత్ ప్రపంచ సాఫ్ట్‌వేర్ రంగంలో అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించి రాజకీయ చైతన్యాన్ని నింపారని, పంచాయితీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలకు అధికారాన్ని కట్టబెట్టారని వివరించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు అధికారం కంటే ప్రజల సేవకే ప్రాధాన్యతనిస్తూ పార్టీని నడిపిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో



ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజి డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కోట్టపల్లి సుధాకర్, ఏ ఏం సి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కౌడగాని వెంకటేష్,సర్పంచ్లు నల్లమోహన్,ఏనుగుల కనకయ్య,ఇల్లందుల రాజేశం,జంగం అంజయ్య,సుద్దాల మధు,గంగాధర లక్ష్మణ్,గంగయ్య,మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ రెడ్డి,కోరేపు నరేష్,పెంచాల సత్తయ్య,ఉపసర్పంచ్ లు మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి,గంగారెడ్డి,కల్లేపల్లి చంద్రయా, నాయకులు బాబు,లాల్ కనుకయ్య,లక్ష్మారెడ్డి,ప్రవీణ్,లక్ష్మణ్,కొండ మల్లయ్యా,మెరుపుల మహేష్,ఏమిరెడ్డి సురేందర్ రెడ్డి,జాగీరు వెంకటేష్,రామంచ శేఖర్,జనార్దన్, శ్రీనివాస్ ,మహేందర్, నజీర్,లక్ష్మణ్, ప్రశాంత్.పరిశరములు,బోయిని పరిశరములు, గుంటి జలంధర్, రాములు,అనంతరెడ్డి,రమేష్,కన్నం రాజు లు ఉన్నారు

# గల్ఫ్ సంక్షేమానికి వెయ్యి కోట్లు కేటాయించాలి

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 28 ప్రతినిధి
తెలంగాణ రాష్ట్రానికి చెందిన గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం 2026%-%27 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించాలని తెలంగాణ గల్ఫ్ వలస కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రానికి చెందిన సుమారు 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ తదితర దేశాల్లో పనిచేస్తూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా వారి సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు లేవని సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి.టీపీసీసీ అధ్యక్షుల, ఎమ్మెల్సీ బి. మహేష్ గౌడ్, మంత్రి వాకిటి శ్రీహరి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీలు తక్కల్లపెల్లి రవీందర్ రావు, ఎల్. రమణ, బీజేపీ ఎమ్మెల్యేలు కె. వెంకటరమణ రెడ్డి, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి లను ఆదివారం



గల్ఫ్ సంఘాల ప్రతినిధులు కలిసి వినతి పత్రాలు సమర్పించారు. గల్ఫ్ సంఘాల ప్రతినిధుల బృందంలో మంద భీంరెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, తోట ధర్మేంద్ర, రత్నగిరి వంశీ గౌడ్, వి. వసంత్ రెడ్డి, గజ్జెల అశోక్, చిట్ల మధు, తోట రమేష్, గొల్లపెల్లి సత్యం, బుర్ర తిరుపతి, రేణుక సయోల, మొత్కూరి నవీన్ గౌడ్, కొక్కుల నవీన్ నేత, సయ్యద్ మహబూబ్ లున్నారు. ఎన్నారై శాఖకు ప్రత్యేక మంత్రి నియమించడంతో పాటు, సమగ్ర ఎన్నారై పాలసీతో గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరాయి. విదేశాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, సింగపూర్, మలేషియా వంటి దేశాల్లో మృతి చెందిన వారికీ ఇదే ప్రయోజనం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశాయి.గల్ఫ్ కార్మికుల పిల్లల విద్య, మానసిక సామాజిక సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని సూచించాయి. అలాగే ‘సీఎం ప్రవాసీ ప్రజావాణి’ను బలోపేతం చేయడం, ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం, నైపుణ్య శిక్షణ, పునరావాసం, అక్రమ రిక్రూట్మెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాయి.ప్రతి సంవత్సరం ‘ప్రవాసి తెలంగాణ దివస్’ నిర్వహించాలని, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రిగా సేవలందించిన పి. శివ శంకర్ జన్మదినం ఆగస్టు 10న దీనిని అధికారికంగా జరపాలని కోరారు. అలాగే ప్రవాసుల కోసం పీవీ ప్రవాసీ భవన్ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రవాసి బీమా యోజన విస్తరణ, హైదరాబాద్ లో సౌదీ, కువైట్ కాన్సులేట్ల ఏర్పాటు, వలస కార్మికుల హక్కులను కాపాడేలా కొత్త చట్టంలో మార్పులు చేయాలని కూడా కోరినట్లు సంఘాలు తెలిపాయి.

# ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం పట్ల కాంగ్రెస్ నిరసన...

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29,సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వర్ణన రమణారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం పట్ల పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల నాయకులు ఆదివారం మహాత్మా గాంధీ చిత్రపటాలను పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరు తొలగింపు స్వతంత్ర సమరయోధుల పేర్లు మనుగడ లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం లో గతంలో ఉన్న 90 శాతం కేంద్ర ప్రభుత్వం 10% రాష్ట్రప్రభుత్వం వాటా ఉంటే ఇప్పుడు దానిని 60 శాతం కేంద్ర ప్రభుత్వం నలబై 40 శాతం రాష్ట్ర ప్రభుత్వంశాతం రాష్ట్ర ప్రభుత్వం గా మార్చి ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తుంది.




దీనిని కాంగ్రెస్ మండల శాఖ ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజి డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కోట్టపల్లి సుధాకర్, ఏ ఏం సి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కౌడగాని వెంకటేష్,సర్పంచ్లు నల్లమోహన్,ఏనుగుల కనకయ్య,ఇల్లందుల రాజేశం,జంగం అంజయ్య,సుద్దాల మధు,గంగాధర లక్ష్మణ్,గంగయ్య,మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ రెడ్డి,కోరేపు నరేష్,పెంచాల సత్తయ్య,ఉపసర్పంచ్ లు మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి,గంగారెడ్డి,కల్లేపల్లి చంద్రయా, నాయకులు బాబు,లాల్ కనుకయ్య,లక్ష్మారెడ్డి,ప్రవీణ్,లక్ష్మణ్,కొండ మల్లయ్యా,మెరుపుల మహేష్,ఏమిరెడ్డి సురేందర్ రెడ్డి,జాగీరు వెంకటేష్,రామంచ శేఖర్,జనార్దన్, శ్రీనివాస్ ,మహేందర్, నజీర్,లక్ష్మణ్, ప్రశాంత్.పరిశరములు,బోయిని పరిశరములు, గుంటి జలంధర్, రాములు,అనంతరెడ్డి,రమేష్,కన్నం రాజు లు ఉన్నారు

# నేటి నుంచి యథావిధిగా ప్రజావాణి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 29,సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
ప్రజల సమస్యల పరిష్కారం కోసం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నుంచి యథావిధిగా కొనసాగించనున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుదలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ మాంగళ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యక్రమానికి పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క తో పాటు జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నాయకత్వంతో గత రెండు దశాబ్దాలుగా తనకు అనుబంధం ఉందని, ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం కలిసి పనిచేసిన అనుభవం తనకుందని తెలిపారు. 2014 నుంచి గత ప్రభుత్వ కాలంలో విద్య రంగానికి సంబంధించిన అనేక సమస్యలను ఉపాధ్యాయులు తన దృష్టికి తీసుకువచ్చారని, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేశానని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండేదని, కానీ ఇటీవల కాలంలో ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. దీనికి కారణమైన లోపాలు ఎక్కడ ఉన్నాయో ప్రభుత్వం, ఉపాధ్యాయులు సమీక్షించి తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం సమిష్టి కృషి అవసరమని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# మేకలు, గొర్రెలకు నట్టల నివారణ కార్యక్రమం పశుపాలకులకు వరం

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ హేమలత కృష్ణారెడ్డి**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో పెబ్బేరు పశువైద్య శాల ఆధ్వర్యంలో ఒక అద్భుతమైన కార్యక్రమం నిర్వహించబడింది. మేకలు, గొర్రెలలో నట్టల (పురుగులు) నివారణకు ప్రత్యేక మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ పశుసంపదను ఆరోగ్యవంతంగా కాపాడేందుకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి హేమలత కృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పశు వైద్యుడు బి. విజయకుమార్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ కర్ణాకర్, ఓఎస్ అబ్దుల్ జలీల్ వంటి అధికారులు నేరుగా మందులు ఇస్తూ పశుపాలకులకు సహాయం అందించారు. రంగాపురం వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. నట్టలు మేకలు, గొర్రెల రక్తాన్ని పీల్చి బలహీనపరుస్తాయి. సకాలంలో ఈ మందులు ఇవ్వడం వల్ల జంతువులు ఆరోగ్యంగా ఉండి, పాల ఉత్పత్తి పెరుగుతుంది. పశుపాలకులకు ఆర్థిక నష్టాలు తగ్గి, ఆదాయం పెరుగుతుంది. ఇలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు గ్రామీణ భారతంలో పశుసంపద అభివృద్ధికి మైలురాళ్లుగా నిలుస్తాయి. రంగాపురం గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా స్వాగతించారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని వారు కోరుకుంటున్నారు. పశువైద్య శాఖ అధికారులకు, సర్పంచ్, వార్డ్ సభ్యులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ముంబాయి తెలుగు సేనా అద్యక్షులు గా కూరపాటి నరేష్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28
ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుత రాజన్న సిరిసిల్లా జిల్లా గంబీరావుపేట మండలం లింగన్న పేట గ్రామ వాస్తవ్యులు శ్రీ కూరపాటి నరేష్ గారు శివసేనా (అధికార శిందే గ్రూపు ) ముంబాయి తెలుగు సేనా అద్యక్షులు గా ఎన్నిక కావడం అభినంధనీయం అని బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అద్యక్షులు నాగెల్ల దేవానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన కూరపాటి నరేష్ తల్లి తండ్రులు చాలా సంవత్సరాల క్రితమే ముంబాయి వలస వెల్లారు. మిల్లు కార్మికునిగా తండ్రి బీడి కార్మికురాలుగా తల్లి వారి జీవితాన్ని కొనసాగించారు. నరేష్ ముంబాయిలోనే జన్మించి పెద్దవాడై ముంబాయి లోనే విద్యాభ్యాసం ప్రారంబించి ఉన్నత చదువులు చదివి చిన్ననాటి నుండే సామాజిక రంగంలో చురుకుగా పాల్గొనేవారు. ముంబాయిలోని వర్లి ప్రదాన కేంద్రంగా మానవ వాత్సల్య ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ను స్థాపించి తమ సంస్థ ద్వారా ఎందరికో మేలు జరిగేలా చేసాడు. ముఖ్యంగా పేద పిల్లల స్కూలు , కాలేజీలో ఫీజు లు కట్టడంలో , పేదవారికి హస్పిటల్ లో ఆర్థికంగా ఆదుకొని ముంబాయిలో తనదైన ముద్రవేసుకున్నాడు. గత దశాబ్ద కాలం నుండి తమ సంస్థ ద్వారా అలా సమాజ సేవ లో కొనసాగుతూనే రాజకీయంగా కూడా ముందుకు సాగుతూ మహారాష్ట్ర మాజి ముఖ్యమంత్రి , ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి ఏక్ నాథ్ శిందే దృష్టికి వచ్చాడు. నరేష్ సేవలకు, రాజకీయంలో చురుకైన యువకునిగా గుర్తించిన శిందే ఏకంగా ముంబాయిలోని తెలుగు వారికి ప్రాతినిద్యం వహించేలా తమ పార్టి శివసేనా తరపున ముంబాయి తెలుగు (శివ ) సేనా అద్యక్షినిగా పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ముంబాయిలో ఎంతోమంది హేమా హేమీలు అయిన తెలుగు ప్రముఖులు ఎందరో ఉన్నారు. అయినా ఒక బహుజన పద్మశాలి బిడ్డ ఈ ఘనతను సాధించిన సందర్భంగా తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ తరపున శు భాకాంక్షలు అందిస్తున్నామని రాజకీయంగా ఒక బలమ్మైన నాయకునిగా ఎదగాలని తెలుగువారితో



పాటు మహారాష్ట్ర లో తమ సేవలను అందించాలని ఈ సంధర్బంగా నాగెల్ల దేవానంద్ కోరారు. నోట్ : – ఫోటోలు పంపిస్తున్నాము. నాగెల్ల దేవానంద్ అద్యక్షులు బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ.

# సిఐటియు గీసుకొండ మండల సమావేశం

**– కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆరూరి కుమార్ విమర్శ**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



గీసుకొండ మండల కేంద్రంలో సీఐటీయూ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ హాజరై ప్రసంగించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నవంబర్ 21 నుంచి అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్‌తో కార్మికుల హక్కులను హరిస్తోందని ఆయన విమర్శించారు. అలాగే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం ద్వారా గాంధీని అవమానించిందని, కేంద్ర వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించడం అన్యాయమని అన్నారు. గాంధీ పేరును కొనసాగిస్తూ కేంద్ర వాటాను మళ్లీ 90 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, కార్పొరేట్ శక్తులకు మేలు చేస్తోందని ఆరోపించారు. ప్రజావ్యతిరేక విధానాలు కొనసాగితే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు తోగిటి బ్రహ్మచారి, మండల నాయకులు పోలే బోయిన శ్రీనివాస్, గోరుకంటి రమేష్, బండి కొమ్మాలు, బరిగెల పోశయ్య, కోట సంతోషా, తాళ్ల పెల్లి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రాణం పోసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.

**– పేదల లిగొంతుకగా, రైతుల ఆశగా, కార్మికుల హక్కుల రక్షకుడిగా నిలిచిన పార్టీ కాంగ్రెస్**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు తాజా మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు కోల సాయిలు మరియు ధూళిమిట్ట గ్రామశాఖ అధ్యక్షులు చెప్యాల అనీల్ గౌడ్ ఆధ్వర్యంలో దూలిమిట్ట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూలిమిట్ట సర్పంచ్ గునుకుల లీలా జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ తుషాలపురం రాజు, దుబ్బ తండ గ్రామ సర్పంచ్ పల్యా రమేష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, మాజీ సర్పంచ్ సుద్దాల రేణుక నరసింహులు, మండల ఉపాధ్యక్షులు నాగిళ్ల బుచ్చిరెడ్డి, లింగాపూర్ మాజీ సర్పంచ్ సందిటి లక్ష్మిరెడ్డి, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగిళ్ల భాగ్యలక్ష్మి, దూల్మిట్ట గ్రామ ఉపాధ్యక్షులు పులి కనకయ్య, బెక్కల్ డైరెక్టర్ చెన్నోజు బ్రహ్మచారి, కొమురవెల్లి మాజీ డైరెక్టర్ పాల్యా శ్రీను, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్యల ఐలయ్య, పరిధి కనకరాములు, చెన్నోజు రాజు, కోల సత్తయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ భూపతి, నాచగోని రాజయ్య, డీలర్ రమేష్, నాచగోని మహేష్, గొట్టె రామచంద్రం, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడలకు జడ్.పి.హెచ్.ఎస్ అక్కంపేట విద్యార్థినిలు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28



69వ ఎస్ జి ఎఫ్ ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నవంబర్ రెండు పైడిపల్లి క్రీడా మైదానంలో 14 సంవత్సరాల బాలబాలికల హ్యాండ్ బాల్ ఎంపికలు నిర్వహించడం జరిగింది. అందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కంపేట గ్రామంలో 9వ తరగతి చదువుతున్న అంజలి హారిక అద్భుతమైన ఆటను ప్రదర్శించి ఈనెల మహబూబ్నగర్ జిల్లా నారాయణపేట లో 27 నుండి 29 వరకు జరుగు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. విజయ్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు అక్కంపేట గ్రామ సర్పంచ్ ముద్దం సాంబయ్య మరియు గ్రామ పెద్దలు ఫిజికల్ డైరెక్టర్ రజిత అభినందించారు.

# తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జనగామ జిల్లా డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది. స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన వారికి మార్చి 2024 నుండి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం చాలా బాధాకరమని తెలియజేసి నారు, సీనియర్ సిటిజన్స్ రిక్రియేషన్ కొరకు స్థలము కేటాయింపుకై హామీ ఇచ్చారు. టాస్క జిల్లా అధ్యక్షులు సిద్ది మల్లయ్య మాట్లాడుతూ ఏర్పాటుచేసిన అన్నది కాలంలోనే దాదాపు 150 మంది సభ్యులను చేర్పించామని, సీనియర్ సిటిజన్ల యొక్క కుటుంబ పరమైన సమస్యలను నా దృష్టికి వచ్చిన వాటిని స్థానిక ఆర్డిఓ తో మరియు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎన్నో కేసులను సెటిల్మెంట్ చేపించామని, హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేశామని, విహారయాత్రలకు కూడా వెళ్లామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో టాస్కర్ జనగామ జిల్లా అధ్యక్షులు తీగల సిద్ది మల్లయ్య , ప్రధాన కార్యదర్శి టి వెంకట మల్లారెడ్డి , కార్యవర్గ సభ్యులు అల్లాడి ప్రభాకర్ , అల్లాడి మహేశ్వర్ , రేణిగుంట కృష్ణ , బచ్చు రమేష్ , భజగం బిక్షపతి , గాదె ప్రకాష్ ,



అబ్దుల్ జబ్బార్ , మహమ్మద్ అబ్దుల్ , మహమ్మద్ లతీఫ్ షరీఫ్ ,తమ్మిశెట్టి మల్లికార్జున్, దూలం యాదగిరి ,పెద్ది హరిబాబు ,షీలా రాణి , మరియు జయ , పాల్గొన్నారు.

# తెలుగు సినీమా అధ్యక్షుడు రేసులో గద్దల రమేష్



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28

పాల్వంచ :తెలుగు సినీ టీ.వీ. అవుట్ డోర్ యూనిట్ టెక్నీషియన్ యూనియన్ అధ్యక్షులు ఎన్నికలు 04 జనవరి 2026ఆదివారం జరగబోయే ఎన్నికల్లో తెలుగు ఫిలిం టెక్నీషియన్ యూనియన్ మెంబర్ గద్దల రమేష్ శనివారం నామినేషన్ హైదరాబాదులోని ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫీసులో నామినేషన్ వేసినారు.

# డీఏ బకాయిలపై ఉద్యోగ ఉపాధ్యాయుల ఆవేదన

**- ప్రభుత్వం తక్షణమే స్పందించాలినీ విజ్ఞప్తి**
**- తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ**



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28
రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై తక్షణమే స్పందించి మానవీయ దృక్పథంతో పరిష్కారాలు చూపాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ విజ్ఞప్తి చేశారు. ఉద్యమాలు, ధర్నాలు, నిరసనలు కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వ స్పందన కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తండ్రి స్థానంలో నిలబడి ఉద్యోగుల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. రోజు రోజుకు పెరుగుతున్న డీఏ బకాయిలు ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని, దీనికి ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించి వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగులకు జనవరి%-%2023 వరకు మాత్రమే డీఏ మంజూరైందని, ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు ఐదు విడతల డీఏ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఖాద్రీ వివరించారు.జనవరి 2023కు సంబంధించిన డీఏ కేంద్ర ప్రభుత్వం 24 మార్చి 2023న మంజూరు చేయగా, రాష్ట్రం 3.64 శాతం డీఏను అమలు చేసి మొత్తం 30.03 శాతంగా చెల్లిస్తోందని తెలిపారు. ఇదే ప్రస్తుతం ఉద్యోగులు పొందుతున్న చివరి డీఏగా కొనసాగుతోందని, దీనికి సంబంధించిన ఉత్తర్వులు జి.ఓ. ఎంఎస్.నే.78 (13 జూన్ 2025) ద్వారా జారీ అయ్యాయని చెప్పారు.అయితే జూలై 2023కు సంబంధించిన డీఏను కేంద్ర ప్రభుత్వం 18 అక్టోబర్ 2023న మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని తెలిపారు. ఈ విడతలో 3.64 శాతం డీఏ ఉద్యోగులకు రావాల్సి ఉండగా, మొత్తం డీఏ 33.67 శాతానికి చేరాల్సి ఉందని చెప్పారు. ఈ డీఏ గత 30 నెలలుగా పెండింగ్‌లో ఉండటం ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోందన్నారు.అలాగే జనవరి 2024కు సంబంధించిన డీఏను కేంద్ర ప్రభుత్వం 7 మార్చి 2024న మంజూరు చేసినప్పటికీ, రాష్ట్రం ఇప్పటివరకు అమలు చేయలేదని ఖాద్రీ పేర్కొన్నారు. ఈ విడతతో మొత్తం డీఏ 37.31 శాతానికి చేరాల్సి ఉండగా, ఇది 24 నెలలుగా పెండింగ్‌లో ఉందన్నారు. జూలై 2024 డీఏను కేంద్రం 16 అక్టోబర్ 2024న మంజూరు చేయగా, ఈ విడతలో 2.73 శాతం డీఏ రాష్ట్రం చెల్లించాల్సి ఉందని, దీంతో మొత్తం డీఏ 40.04 శాతానికి చేరుతుందని తెలిపారు. ఈ విడత కూడా 18 నెలలుగా అమలు కాకుండా నిలిచిపోయిందన్నారు.జనవరి 2025కు సంబంధించిన డీఏను కేంద్ర ప్రభుత్వం 28 మార్చి 2025న మంజూరు చేసిందని, ఈ విడతలో 1.82 శాతం డీఏ ఉద్యోగులకు రావాల్సి ఉందని చెప్పారు. దీంతో మొత్తం డీఏ 41.86 శాతానికి చేరాల్సి ఉండగా, ఇది 12 నెలలుగా పెండింగ్‌లో ఉందన్నారు. అలాగే జూలై 2025కు సంబంధించిన డీఏను కేంద్రం 1 అక్టోబర్ 2025న మంజూరు చేయగా, ఇందులో 2.73 శాతం డీఏ రాష్ట్రం అమలు చేయాల్సి ఉందని, మొత్తం డీఏ 44.59 శాతానికి చేరుతుందని తెలిపారు. ఈ విడత కూడా ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉందన్నారు.డిసెంబర్ 2025 నాటికి ఉద్యోగులకు మొత్తం 14.56 శాతం డీఏ బకాయిలు రావాల్సి ఉందని ఖాద్రీ వెల్లడించారు. జూలై 2023 నుంచి లెక్కిస్తే మొత్తం 30 నెలల కాలానికి సంబంధించిన డీఏ బకాయిలు పేరుకుపోయాయని చెప్పారు. వచ్చే జనవరి 2026 నుంచి మరో విడత డీఏ కూడా బకాయిల జాబితాలోకి చేరే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.70,000 బేసిక్ పే ఉన్న ఉద్యోగిని ఉదాహరణగా తీసుకుంటే, జూలై 2023 డీఏ విడతకు సంబంధించి నెలకు సుమారు ?2,548 చొప్పున 30 నెలలకు 76,440 బకాయి అవుతుందని తెలిపారు. జనవరి 2024 విడతకు సంబంధించి 24 నెలలకు ?61,152, జూలై 2024 విడతకు 18 నెలలకు ?34,398, జనవరి 2025 విడతకు 12 నెలలకు ?15,288, జూలై 2025 విడతకు 6 నెలలకు 11,466 చొప్పున బకాయిలు ఉంటాయని వివరించారు.ఈ ఐదు విడతల డీఏ కలిపి ఒక్కో ఉద్యోగికి ఇప్పటివరకు సుమారు 1,98,744 బకాయిలు పేరుకుపోయాయని, అలాగే ప్రతి నెల జీతంలో రావాల్సిన పెరుగుదల సుమారు ?10,192 అయినప్పటికీ ఉద్యోగులు దానిని పొందలేకపోతున్నారని ఖాద్రీ ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగులు ప్రభుత్వానికి వెన్నెముకలని, వారి ఆర్థిక భద్రతను నిర్లక్ష్యం చేయడం తగదని ఖాద్రీ స్పష్టం చేశారు.ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గించే విధంగా విడతల వారీగా అయినా డీఏ బకాయిలను విడుదల చేయాలని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఆహ్వానాలు

**- ఇల్లంతకుంటలో 30న మహోత్సవాలు**



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28
ఇల్లంతకుంట మండలంలోని ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 30న నిర్వహించనున్న ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి మహోత్సవాలకు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులను మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానించారు.మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్‌లకు ఆలయ తరఫున ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులను శాలువాలతో సన్మానించి, దేవస్థానం మమెంటోతో పాటు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అలాగే తిరుపతి దేవస్థానం ప్రసాదమైన లడ్డును కూడా బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోడిషాల పరమేష్, ఎడ్ల కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేస్తోందని ఆలయ చైర్మన్ తెలిపారు.

# మల్యాల మండలంలో బిజెపి బలపరిచిన సర్పంచ్ లకు సన్మానం





మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28
మల్యాల మండలంలో పలు గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన బీజేపీ సర్పంచ్,, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ని..శాలువ తో సన్మానం చేసి వారికి ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బింగి వేణు..మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం..మ్యాడమ్ పల్లె సర్పంచ్,, ఉప సర్పంచ్,, తక్కల్ల పల్లె సర్పంచ్,, ఉప సర్పంచ్, మరియు లంబాడీ పల్లె ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ని సత్కరించి అభినందనలు తెలిపారు.. గ్రామ సమస్య లు పరిష్కరించి. గ్రామంలో నీటి సౌకర్యం, మురుగు కాల్వలు, వీధి దీపాలు,, నిర్వహణ.. చేపట్టి గ్రామం లో అభివృద్ధి కోసం పని చేయాలని.. రాజకీయాల అతీతంగా ప్రజలకు సేవ చేయాలని.. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్ లకు విజ్ఞప్తి చేశారు, బీజేపీ నాయకులు,. ఓడిన చోట. మరింత గా కష్ట పడి,, రాబోయే ఎంపీటీసీ.జడ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించాలని.. బీజేపీ కార్యకర్తలు, నాయకులు కి ఈ సందర్భంగా తెలిపారు.మండలం లో 5గురు సర్పంచ్ లు గా,, 5గురు ఉప సర్పంచ్ లు గా ఎన్నికై, బీజేపీ బలం ఏంటో చూపారు.. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. అనటానికి ఈ సర్పంచ్ ఎన్నికల ఫలితాలు.. నిదర్శనం.. రాబోయే ఎన్నికల్లో ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ప్రజలు బీజేపీ అభ్యర్థులు కి గెలిపించి గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు

# మానుకోట బీఆర్ఎస్ సభలో గులాబీ శ్రేణుల ఉత్సాహం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28
మానుకోటలో నిర్వహించిన బీఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన సభ గులాబీ శ్రేణుల ఉత్సాహంతో హోరెత్తింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతుండటంతో అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. సభాస్థలి వద్ద వేలాది మంది గులాబీ కండువాలతో నినాదాలు చేస్తూ కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. మార్గమధ్యంలో పాలకుర్తి, తొర్రూరు, మహబూబాబాద్ ప్రాంతాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం అందించారు. మాజీ ఎంపీ మాలోతు కవిత అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, గులాబీ శ్రేణుల ఉత్సాహమే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నిదర్శనమని అన్నారు. కేసీఆర్ మార్గదర్శనంలో కేటీఆర్ హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరాలకు ధీటుగా అభివృద్ధి చేశారని, కేటీఆర్ తెలంగాణ భవిష్యత్తు అని కొనియాడారు. దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్ నివాసయోగ్యమైన నగరమని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు విసిగిపోయారని, కామారెడ్డి డిక్లరేషన్ హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌కు ఘన విజయం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొని ప్రసంగించగా, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను కేటీఆర్ తదితర నేతలు శాలువాలతో సత్కరించారు.

# తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడిగా గీసుకొండ ఎమ్మార్వో శాలువతో ఘన సన్మానం



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడిగా గీసుకొండ ఎమ్మార్వో ఎన్నికైన సందర్భంగా ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి పాల్గొని, ఎమ్మార్వోకి శు భాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి కీలక బాధ్యతకు ఎన్నిక కావడం గర్వకారణమని పేర్కొంటూ, రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న అధికారుల సమస్యల పరిష్కారానికి ఆయన నాయకత్వం ప్రభావవంతంగా నిలుస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, రెవెన్యూ అధికారుల హక్కులు, సంక్షేమం కోసం సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగి, పాల్గొన్నవారి అభినందనలతో మరింత ఉత్సాహంగా కొనసాగింది.

# జగిత్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ గుండెపోటుతో మృతి



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28
జగిత్యాల జిల్లా వైద్యాధికారి గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఆకుల శ్రీనివాస్ శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం 4:30 గంటలకు ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేలోపే చనిపోయినట్లు పేర్కొన్నారు. ఇటీవలే జిల్లా వైద్యాధికారిగా నియమితులైన శ్రీనివాస్ మృతి చెందడంతో వైద్య వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మృతికి పలువురు సంతాపం ప్రకటించారు.

# ఉపాధి హామీ పనులపై జిల్లా పరిషత్ సీఈఓ తనిఖీ

**నర్సరీలు, పశువుల షెడ్ల పనులు వేగవంతం చేయాలి అధికారులకు ఆదేశాలు**



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28
జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను జిల్లా పరిషత్ సీఈఓ, డిఆర్డిఓ ఇంచార్జ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనాయిమాకుల, ఊకల్ గ్రామాల్లో కొనసాగుతున్న ఎంజీఎన్రేగా పనులను ఆయన సందర్శించి, ప్రస్తుత సీజన్‌కు అనుగుణంగా చేపట్టాల్సిన నర్సరీల ఏర్పాట్లు, ప్రగతిలో ఉన్న పశువుల షెడ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నర్సరీల పనుల్లో ఆలస్యం లేకుండా వెంటనే ఎర్రమట్టి తెప్పించి బ్యాగులు నింపి విత్తనాలు నాటాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు అవసరమైన నీడనిచ్చే చెట్లు, పూల మొక్కలు, ఔషధ మొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. దీంతో పాటు పశువుల షెడ్ల నిర్మాణాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనుల నాణ్యతను కాపాడుతూ, నిర్ణీత కాలపరిమితిలో అన్ని పనులు పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ తనిఖీల్లో మండల పంచాయితీ అధికారి, ఈజీఎస్ ఏపీవో, ఈసీ, టిఏలు, కొనాయిమాకుల సర్పంచ్, ఊకల్ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# శిశుమందిర్ అభివృద్ధికి స్వర్గం మల్లేశం ఉదార విరాళం లక్ష రూపాయల చెక్కు అందజేత



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28
కరీంనగర్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి స్వర్గం మల్లేశం లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. గతంలో శిశు మందిర్‌లో ఉపాధ్యాయునిగా పనిచేసిన ఆయన, తన 75వ వజ్రోత్సవ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సహాయాన్ని ప్రకటించారు.కరీంనగర్ పద్మశాలి హాస్టల్ కళ్యాణ మంటపంలో నిర్వహించిన జన్మదిన వేడుకల సందర్భంగా, శిశుమందిర్ అభివృద్ధి కమిటీ సెక్రటరీ కోల అన్నారెడ్డికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అదనంగా, ఒక తరగతి గది నిర్మాణానికి అవసరమైన ఖర్చుల కోసం రూ.7 లక్షల వరకు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.1973 సెప్టెంబర్‌లో శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరిన స్వర్గం మల్లేశం, అక్కడి క్రమశిక్షణ, విలువలే తన జీవితానికి దిశానిర్దేశం చేశాయని పేర్కొన్నారు. శిశుమందిర్‌లో పనిచేస్తూనే 1975 నుంచి రియల్ ఎస్టేట్ రంగంలో అడుగుపెట్టి స్థిరపడిన ఆయన, ఆ ప్రయాణమే తన జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకువచ్చిందన్నారు. అందుకే శిశు మందిర్ పట్ల కృతజ్ఞతతో విరాళం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు ముకుందం, హనుమంత రావు, చిరంజీవ చారి, పరశు రామ్ జీ, సబ్బని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ వివరాలను ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి వెల్లడించారు.

# బోర్ ప్రారంభించిన బీజేపీ నాయకులు



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28
కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో లో విద్యార్థులు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని , ఇటీవల స్థానిక బిజెపి నాయకులు సమస్యను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి బండి సంజయ్ వెంటనే స్పందించి బోర్ వేయించారు. అట్టి బోర్ కి శనివారం రోజున మోటార్ బిగించి ఈరోజు ప్రారంభించారు. . ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు , గ్రామస్తులు కేంద్రమంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఆనందం ,బిజెపి మాజీ మండల అధ్యక్షులు కడార్ల.రతన్ కుమార్, నాయకులు గుజ్జ దావా సతీష్, గుండా సిద్దు, మిట్ట వంశీ, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**- వికసిత్ భారత్ గ్రామీణ రోజుగార్ అజీవిక మిషన్ (వీబీజీఆర్ఏఎం)ను రద్దు చేయాలి**

**- తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ డిమాండ్**



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28**

గ్రామీణ పేదలకు చట్టబద్ధంగా కల్పిస్తున్న ఉపాధి హక్కును నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ గ్రామీణ రోజుగార్ అజీవిక మిషన్ (వీబీజీఆర్ఏఎం) అనే నూతన చట్టాన్ని తీసుకొచ్చిందని, తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేసి లిమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంఎజిఎన్ఆర్ఈజిఏ)లిను కొనసాగించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేదంటే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కోట్లాది పేదలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా వరంగల్ నగరంలోని అబ్బని కుంట రైతు సంఘ భవనంలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సమావేశం సంఘ ఉపాధ్యక్షులు ఊరటి అంసాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మాట్లాడిన సోమిడి శ్రీనివాస్, రాజ్యాంగంలోని 41వ అధికరణ ప్రకారం ఉపాధి హక్కుకు అనుగుణంగా 2005లో ప్రజల, కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వం ఎంఎజిఎన్ఆర్ఈజిఏను అమల్లోకి తెచ్చిందన్నారు. గత 20 ఏళ్లుగా ఈ చట్టం ద్వారా దేశవ్యాప్తంగా పేదలు, కూలీలు ఉపాధి పొంది కొనుగోలు శక్తిని పెంచుకున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 100 రోజుల పనిదినాల గ్యారెంటీని 200 రోజులకు పెంచాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా దినసరి కూలీని సవరించాలని డిమాండ్ చేస్తుంటే, ఉన్న చట్టాన్ని బలహీనపరిచేలా అనేక ఆంక్షలతో వీబీజీఆర్ఏఎం చట్టాన్ని తీసుకురావడం రాజ్యాంగ ఉల్లంఘనకు సమానమని విమర్శించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ, సహకార సంఘాలను నిర్వీర్యం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించడం, రైతులను ఐక్యంగా లేకుండా చేసే ప్రయత్నమేనని ఆరోపించారు. నామినేటెడ్ పోస్టుల విధానాన్ని ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణిస్తూ, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, జెండా అంబయ్య, మోకిడ పేరయ్య, బొల్లు ఎల్లయ్య, ఎండి హుస్సేన్, సోమిడి సాంబయ్య, కత్తి సుధాకర్, పి. పైడి, రేముడాల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవన పనులను ప్రారంభించిన ఎమ్మెల్యేతోట లక్ష్మీ కాంతారావు..

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28**



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు..సర్పంచిగా ఎన్నికైన అనంతరం గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన గ్రామ సర్పంచ్ శ్రీమతి కళావతి ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.అలాగే గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు,కమిటీ భవనాల నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, నూతన గ్రామ సర్పంచులు, గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# నూనె బాలరాజుకు ఘన స్వాగతం పలికిన పగడాల

**- డా.పగడాల కాళీ ప్రసాద్ రావు**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28**



రూరల్ క్రికెట్ ఆన్ గ్లోబల్ వికెట్ తెలంగాణ గోల్డ్ కప్ 2025-2026 ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేసిన బిజెపి సెంట్రల్ కోఆర్డినేటర్ నూనె బాలరాజుని వరంగల్ ప్రజల ఇలవేల్పు అయినా భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో మర్యాదపూర్వకంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికి భద్రకాళి అమ్మవారి దర్శన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు జిల్లా కార్యదర్శి కూతురు రాజు గీసుగొండ మండల్ అధ్యక్షులు కొంగర రవి తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో రూ.35 లక్షల అల్ట్రా సౌండ్ ల్యాబ్ ప్రారంభం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలే కూటమి ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ పట్టణంలోని డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో శనివారం నాడు రూ.35 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన అల్ట్రా సౌండ్ ల్యాబ్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు కూటమి నేతలు వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏడు ప్రభుత్వ ఆసుపత్రులకు అల్ట్రా సౌండ్ ల్యాబ్‌లను మంజూరు చేయగా అందులో నందిగామ డివిఆర్ ఏరియా హాస్పిటల్ ఒకటిగా ఎంపిక కావడం ఆనందకరమని తెలిపారు ఇందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ వైద్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్



నందిగామకు అల్ట్రా సౌండ్ ల్యాబ్ మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ అల్ట్రా సౌండ్ ల్యాబ్ ద్వారా గర్భిణులు మహిళలు పేద ప్రజలకు స్థానికంగానే కీలక వైద్య పరీక్షలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రజలకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు ఈ చక్కటి అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని ఆమె కోరారు అనంతరం హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ సభ్యులు వైద్యులు అధికారులు కూటమి నేతలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# కందికట్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు, కెరీర్ చార్ట్‌ను అందజేయడం జరిగింది,...

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు దండు వినోద్ స్థాపించిన వీడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, 10వ తరగతి విద్యార్థులకు వారి భవిష్యత్‌కు దిక్సూచిగా నిలిచే విధంగా ఒక కెరీర్ చార్ట్‌ను రూపొందించడం జరిగింది, ఈ కెరీర్ చార్ట్‌లో 10వ తరగతి పూర్తి చేసిన అనంతరం నుంచి పీజీ స్థాయి వరకు అందుబాటులో ఉన్న వివిధ కోర్సులు, వాటిలో చేరేందుకు అవసరమైన అర్హతలు, ప్రవేశ విధానాలు తదితర అంశాలను స్పష్టంగా వివరించడం జరిగింది.వారి సూచన మేరకు ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు, బీసీ యువజన విభాగం మండల అధ్యక్షులు భూమల్ల ప్రశాంత్ గారి ఆధ్వర్యంలో ఈ కెరీర్ చార్ట్‌ను అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ శ్రీనివాస్ పాల్గొనగా, గ్రామ ఉప సర్పంచ్ దొమ్మటి అజయ్, వార్డు మెంబర్ రాగెల్ల అనిల్, బీసీ గ్రామ అధ్యక్షుడు జంగిటి అజయ్, కనకరావు, అనిల్, రాములు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

# బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా మోడీ కానుకగా కందికట్కూర్ గ్రామ పాఠశాలలో సైకిళ్ల పంపిణీ...

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28**



ఇల్లంతకుంట మండల కందికట్కూర్ గ్రామంలో ఎంఈఓ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కందికట్కూర్ సంబంధించిన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బండి సంజయ్ కుమార్ గారి పుట్టినరోజు సందర్భంగా ఇస్తున్న మన మోడీ కానుక సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గారు, సిపిడిఓ రోజా, విశిష్ట అతిథి ప్రధానోపాధ్యాయులు ప్రేమ లత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ సర్పంచ్ చింతపల్లి విజయ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి వేణు రావు, ఉపసర్పంచ్ దొమ్మటి అజయ్ గౌడ్, వార్డ్ సభ్యులు మరియు తుమ్మనపల్లె వెంకటేశ్వరరావు, భూత్ అధ్యక్షులు చదువాలా శ్రీధర్, తాళ్లపెల్లి కిషన్, తుమ్మనపెల్లి కానుకరావు, రాచకొండ రాకేష్, మరియు జంగిటి అజయ్, భూమళ్ల ప్రశాంత్, తదితరులు గ్రామ ప్రజాలు పాల్గొన్నారు...

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్వి రాష్ట్ర నేత ఆర్షం మధుకర్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28**



నీరుకుళ్ళ గ్రామ పంచాయితీ మొదటి వార్డు లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వంగేటి రమక్క, దూపాటి సాంబయ్య,చిమ్మని లక్ష్మికాంత, కుటుంబాలను బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు,ఆర్షం మధుకర్ పరామర్శించడం జరిగినది నిరుపేద కుటుంబం అయిన వంగేటి రామక్క మరణించడం చాల బాధాకరం వారి కుటుంబనికీ బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణి చేశారు . అర్షం మధుకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి సమస్యలు పరిస్కరానికి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటు పేద ప్రజల గొంతుక అవుతానని పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటానని అత్యంత నిరుపేదైనా వంగేటి రామక్క కుటుంబానికి తప్పకుండ ఇందిరమ్మ ఇల్లును ప్రభుత్వ అధికారులతో మాట్లాడి మంజూరు చేయిస్తానని తెలిపారు ఈ కార్యక్రంలో గ్రామ ప్రధాన కార్యదర్శి వంగేటి వేణు ,మాజీ వర్డ్ మెంబెర్స్ న్యాతని ప్రవీణ్ ,తుప్పరి రమేష్ ,నాయకులు తిరుపతి ,మహమ్మద్, అశోక్ ,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడిగా రియాజుద్దీన్ ఎన్నిక



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడిగా గీసుగొండ తాసిల్దార్ రియాజుద్దీన్ ఎన్నికైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ ధర్మారావు, చల్ల వేణుగోపాల్ రెడ్డి, అంకతి నాగేశ్వరావు, శిరీష శ్రీకాంత్, అలాగే నూతనంగా ఎన్నికైన సర్పంచులు బోడకుంట్ల ప్రకాష్, పోగుల యుగేందర్, హార్జ్య తండా సర్పంచ్ కలిసి రియాజుద్దీన్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. రెవెన్యూ శాఖ అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి రియాజుద్దీన్ సేవలు మరింత ఉపయోగపడాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

# జమ్మికుంట లో టా.ప్ర. సర్వసభ్య సమావేశం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 28**



జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టా.ప్ర) జమ్మికుంట యూనిట్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జమ్మికుంట శాఖ అధ్యక్షుడు గరిగ చంద్రయ్య అధ్యక్షత వహించారు.సమావేశానికి ముఖ్య అతిథులుగా టా.ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, గౌరవ అధ్యక్షుడు కట్ట నాగభూషణ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా జమ్మికుంట యూనిట్ పెన్షనర్లకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు.పెన్షనరీ బెనిఫిట్స్, హెచ్ఎస్ఓపీఎస్ అమలు కోసం జిల్లా, రాష్ట్ర స్థాయిలో చేపట్టిన ధర్నా కార్యక్రమాల్లో జమ్మికుంట శాఖ చురుగ్గా పాల్గొని సంఘ ప్రతిష్ఠను పెంచిందని అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు సంబంధించిన బెనిఫిట్స్‌ను ఏకమొత్తంగా తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. నూతన పీఆర్సీని జూలై 2023 నుంచి అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు.అనంతరం ఎన్నికల అధికారి చందుపట్ల జనార్ధన్, పరిశీలకుడు కట్ట నాగభూషణ చారి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా శీలం మల్లేశం, అధ్యక్షుడిగా గరిగ చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా చందుపట్ల చక్రపాణి, జక్కు లక్ష్మయ్య, సిహెచ్ సునీత దేవి, ఎస్ సారభద్ర స్వామిని ఎంపిక చేశారు.ప్రధాన కార్యదర్శిగా బి ఉమాదేవి, కోశాధికారిగా కే రామచంద్రం, కార్యదర్శులుగా వేల్పు కొండ రామయ్య, సిహెచ్ బాబయ్య, బి రాజయ్య, కాజా మొయినుద్దీన్‌లను నియమించారు. జిల్లా కౌన్సిలర్లుగా కట్ట నాగభూషణ చారి, మేక మల్ల సుధాకర్, మారేపల్లి మొగిలయ్యలను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

